మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పేదల ఆరోగ్యమే సర్కారు ధ్యేయం..!

## బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యమే ధ్యేయంగా సర్కారు అడుగులు వేస్తున్నదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం పలువురు బాధితులకు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సిఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసిలను అందజేశారు. అందులో భాగంగా జడ్చర్ల మండలం కొండేడ్ గ్రామానికి చెందిన బుగ్గ శివలీల అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అదేవిధంగా ఊరుకొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన బొల్లు నాగరాజుకు కుడిచెయ్యి శస్త్రచికిత్స నిమిత్తం రూ. లక్ష ఎల్‌ఓసిని క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు.

**బర్రె కృష్ణ పార్థీవదేహం వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాళి...** బాలానగర్ మండలం గౌతపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బర్రెకృష్ణ ప్రమాదవశాత్తు బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం గ్రామానికి చేరుకుని బర్రెకృష్ణ పార్థీవదేహం వద్ద నివాళులర్పించారు. పూలమాల వేసి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించి కృష్ణ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.



రూ. లక్షన్నర ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# ఎండసైతం లెక్క చేయకుండా ప్రజల కోసం పల్లెబాట

## ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

**గండీడ్,మే11 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగయ్యపల్లి, సలానగర్, పెద్దవార్వాల్, చిన్నవార్వాల్, కొమిరెడ్డిపల్లి, ఆసిరెడ్డిపల్లి, అంచన్‌పల్లి, గండీడ్, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో పల్లెబాటకార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి లక్ష్మి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ జంగాల వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, నాయకులు గోపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్‌రెడ్డి, అశోక్‌గౌడ్, బోయిని శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, నాగేష్, గోపాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# వయోవృద్ధుల పోషణ, ఫిర్యాదులకై వెబ్ పోర్టల్‌ను ప్రారంభించిన నాగర్‌కర్నూల్ ఆర్డీఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త:**తెలంగాణ వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ గారి సూచనల మేరకు నాగర్‌కర్నూల్ ఆర్డీఓ (మెయింటెనెన్స్ ట్రిబ్యూనల్ చైర్ పర్సన్) వయోవృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నిరాధరణకు గురైన తల్లిదండ్రులు లేదా వయో వృద్ధుల పోషణ మరియు సంరక్షణ చూసుకొని పిల్లలపై ఆన్‌లైన్‌లో సీనియర్ సిటిజన్ మెయింటెనెన్స్ కేసేస్ మోనిటరింగ్ సిస్టం వెవెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగలరని చెప్పారు. వయోవృద్ధులు మొబైల్ ఫోన్ ద్వారా గానీ ఇతరత్ర ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా గానీ ఈ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని తెలిపారు. విధంగా ఈపోటోల ద్వారా అప్పిలేట్ ట్రిబ్యునల్ అనగా కలెక్టర్‌కి కూడా ఫిర్యాదులు నమో దు చేసుకోవచ్చు. ఈ వెబ్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులు ఈ మోడలింగ్ సిస్టం ద్వారా, దీని ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ముసాయిదా మేడం, పీల్డ్ అధికారి పవన్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీఓ

# తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి..!

## రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మంత్రి నిరంజన్‌రెడ్డికి మొక్క అందజేసి స్వాగతం పలుకుతున్న కలెక్టర్



ఏఈ భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి



మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి మూలకారణం విద్యుత్ సౌకర్యమేనని విద్యుత్ సరఫరాపై తెలంగాణ రాష్ట్రం వెనక్కి తగ్గబోదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని నదీ అగ్రహారం రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో రూ 2 కోట్ల వ్యయంతో నిర్మించిన సర్కిల్ ఎస్ఈ భవన సముదాయాన్ని జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, డా. అబ్రహాం, ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 16 వేల పైబడి మెగావాట్ల విద్యుత్ తయారవుతున్నదని తెలిపారు దేశంలో విద్యుత్ వినియోగంలో మనరాష్ట్రం మొదటిస్థానంలో ఉందన్నారు. తెలంగాణ రాకముందు చీకటిలో మగ్గిపోయామని తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అభివృద్ధికి మూల కారణం విద్యుత్ సరఫరా అని విద్యుత్ పరిశ్రమలకు రైతులకు ఉపయోగపడుతుందని దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. గతంలో విద్యుత్ లేక అనేక పరిశ్రమలు మూతలు పడ్డాయని ప్రస్తుతం పరిశ్రమలతో పాటు వ్యవసాయ పరిశ్రమలు అనుబంధ పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమలు కుల వృత్తుల వారికి విద్యుత్ సరఫరా ఎంతగానో తోడ్పాటునందిస్తూ అందరికి పనికి కల్పిస్తుందని తెలిపారు. తొమ్మిదేళ్లలో విద్యుత్ అవసరాలకు 32 వేలకోట్లు ఖర్చుచేసి సబ్ స్టేషన్లు ట్రాన్స్‌ఫార్మర్లు సమకూర్చుకున్నట్లు తెలిపారు. ఉచిత విద్యుత్ వల్ల రూ. 10,500కోట్లు సబ్సిడి ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. దేశంలో తెలంగాణలో తప్ప ఎక్కడ 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చిన దాఖలాలు లేవని మంత్రి తెలిపారు. రైతుబంధు ఇప్పటికి పది విడతలుగా రూ. 65 వేల కోట్ల ఆర్తిక సహాయం రైతులకు అందాయని తెలిపారు. భవిష్యత్తులో దేశానికే కాక ప్రపంచానికే అన్నంపెట్టే రీతిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలు లేకుండా మొదటి ప్రాధాన్యత ఇచ్చి విద్యుత్ సరఫరాకు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథం మాట్లాడుతూ గతంలో విద్యుత్ సమస్యలు అనేకంగా ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక విద్యుత్ సమస్యలు తీరిపోయాయని తెలిపారు. విద్యుత్ సరఫరా 24 గంటలు ఏ రాష్ట్రంలో జరగకుండా కేవలం తెలంగాణలో జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో గద్వాల జిల్లాలోని రూ. 39 కోట్లతో విద్యుత్‌కు సంబంధించిన పనులు జరిగాయని తెలిపారు. రైతులకు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ అన్నారు. రైతుల నుండి ప్రజల నుండి ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నడిగడ్డలో నీటి లభ్యతను బట్టి విద్యుత్ డిమాండ్ పెరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల నుండి నియోజకవర్గంలో అభివృద్ధి మరింత పెరుగుతుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడేది విద్యుత్‌శాఖ సిబ్బంది అధికారులు రైతులు ఎల్లవేళలా ఆదుకోవాలని తెలిపారు. అలంపూర్ ఎమ్మెల్యే డా. అబ్రహాం మాట్లాడుతూ జిల్లాలో అలంపూర్ నియోజకవర్గంలోని సబ్ స్టేషన్‌లో పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే సిబ్బంది లైన్‌మెన్లను నియమించాలని, గ్రామాలలో విద్యుత్ సమస్య ఉంటు త్వరగా స్పందించి సమస్య పరిష్కరించాలని తెలిపరు. ఈ సందర్భంగా విద్యుత్ ఎస్ఈ భాస్కర్ మాట్లాడుతూ తాను రెండేళ్ల క్రితం ఇక్కడ విధులలో చేరారని, రెండేళ్లలో కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేశానని తెలపారు. అలాగే తెలంగాణ ఏర్పడ్డాక సబ్ స్టేషన్లు అదనంగా మంజూరై నిర్మించామని ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని విద్యుత్ సమస్య లేకుండా చేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, గ్రంథాలయ ఛైర్మన్ రామన్‌గౌడ్, మార్కెట్ ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్, ఎంపిపిలు, జడ్పీటిసిలు, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులను అభినందించిన కలెక్టర్



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,మే 11 ప్రభాతవార్త :** ఈనెల 9వన ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో నారాయణపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ హర్ష, డిఎండబ్ల్యుఓ గోవిందాజన్, కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వర్‌రెడ్డిని, కళాశాల బృందాన్ని ఉతీనతర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. అంతే కాకుండా మొదటి సంవత్సరంలో ఆఫీస్ ఎంపిసి 438/470, ఇలియాజ్ ఉర్ రెహమాన్ బైపిసిలో 430/440 ద్వితీయ సంవత్సరంలో సాయికుమార్ ఎంపిసి 980/1000, బైపిసిలో షరీఫ్ 972/1000, ఎ.మణికంఠ 971/1000జిల్లా స్థాయిలో మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్‌కు ధీటుగా మైనార్టీ గురుకుల కళాశాల దూసుకుపోతుందని, విద్యార్థులను ఉన్నతస్థాయిలో నిలిపేందుకు సెక్రెటరీ షఫియుల్లా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి..

## - తాసిల్దార్లతో కలెక్టర్ రవినాయక్ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే11, ప్రభాతవార్త :** ధరణి, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మీ సేవ ఈ - ఆఫీస్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ జి రవినాయక్ తాసిల్దార్లను ఆదేశించారు. గురువారం నూతన కలెక్టరేట్‌లో తాసిల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రభుత్వ సంస్థల కోసం భూమిని సేకరించి ఇప్పటివరకు ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టని చోట వాటిని రద్దు చేయాలని అన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. తాసిల్దార్లు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి వివిధ ఫారమ్స్ పై వచ్చిన అభ్యంతరాలను క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో ఇసుక జరిమానాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఎఫ్‌లైన్ పిటీషన్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఆర్డీవో అనిల్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ, పంచాయతీరాజ్ ఈఈ నరేందర్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్‌రావు, మైన్స్ ఏడీ విజయ్‌కుమార్, ఇతర అధికారులు, తాసిల్దార్లు సమావేశానికి హాజరయ్యారు.

# మహానగరంగా మహబూబ్‌నగర్..!

**శివారు కాలనీలను వేగంగా అభివృద్ధి చేస్తాం..**
**జిల్లా కేంద్రం ఊహించని విధంగా విస్తరిస్తోంది**
**పాలకొండ, సగర కాలనీ**
**పర్యటన సందర్భంగా మంత్రి డి.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే11 ప్రభాతవార్త :** శివారు ప్రాంతాల్లో కొత్తగా వెలసిన కాలనీల్లో మౌలికవసతుల అభివృద్ధికి అధికప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ మహానగరంగా అభివృద్ధిచెందుతూ ఉందని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాలకొండవార్డు పరిధిలో ఉన్న సగరకాలనీలో మంతి పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని అందులో భాగంగా దశల వారిగా అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామన్నారు. సగర కాలనీలో రోడ్డు, కల్వర్టు నిర్మాణంతో పాటు ఇంటింటికి సత్వరం తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం ఊహించనంత వేగంగా విస్తరిస్తోందన్నారు. పెరుగుతున్న కాలనీలు, జనావాసాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పట్టణంలో శిల్పారామం, కెసిఆర్ అర్బన్‌ఎకోపార్కు, నైట్‌సఫారీ, నెక్లెస్‌రోడ్డు, ట్యాంక్ బండ్, ఐలాండ్, మన్యంకొండ, ఐటిటవర్ పట్టణానికి తలమాని కంగా ఉన్నాయన్నారు. పట్టణాన్ని ఆనుకుని సుమారు 28 వేలకు పైగా అర్బన్ ఫారెస్టు ఉండడం మహబూబ్‌నగర్ వాసుల అదృష్టమని రాష్ట్రంలో ఇలాంటి అవకాశము ఎక్కడ కూడా లేదన్నారు. ఐటికం ఎనర్జీ పార్కువల్ల వేలాదిగా ఉద్యోగాలకల్పన ఉండబోతోందని భవిష్యత్తులో జిల్లా కేంద్రం ఉద్యోగ ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్‌గా నిలవబోతోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి స్థానిక కౌన్సిలర్ నరెందర్, బిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, స్థానికులు తిరులేష్, లక్ష్మయ్య, శంకర్ పాల్గొన్నారు.



పాలకొండలో పర్యటిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కాలనీవాసులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# జూన్2న వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ ప్రారంభం..!

- అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి
- టీడీగుట్టలో అధునాతన రైతుబజార్
- మహబూబ్‌నగర్‌లో పర్యటించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే11, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబ్‌నగర్‌లోని టీటీగుట్ట, డైట్ కళాశాల వద్ద నిర్మాణంలో ఉన్న వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ పనులను పరిశీలించారు. టీడీగుట్ట మార్కెట్ నుంచి క్లాక్‌టవర్ వరకు కలెక్టర్ రవినాయక్‌తో కలిసి పర్యటించారు. జూన్ 2న టీడీ గుట్ట, డైట్ కళాశాల వద్ద నిర్మాణంలో ఉన్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్, స్లాటర్ హౌస్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెలాఖరుకు కళాభారతి, ఆర్‌అండ్‌బీ మార్కెట్లను పూర్తి చేయాలన్నారు. టీడీ గుట్ట కూరగాయల మార్కెట్ పారిశుధ్య నిర్వహణలో విఫలమైన సిబ్బందికి మెమోలు ఇవ్వాలని, కొత్త సిబ్బందిని నియమించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న టీడీ గుట్ట మార్కెట్ పనులు పూర్తయి ప్రారంభించుకున్న తర్వాత పక్కనే ఉన్న పాత రైతు బజార్ కూల్చేసి అక్కడ అధునాతన రైతు బజార్ నిర్మిస్తామని మంత్రి తెలిపారు. మార్కెట్ సమీపంలో రూ.20లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపాలిటీ పాత టౌన్ హాల్‌ను కూల్చేసి అక్కడ నాలుగు అంతస్తుల్లో పార్కింగ్ నిర్మాణం చేపట్టాలని క్లాక్‌టవర్ ప్రాంతంలో వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు అక్కడ పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించాలన్నారుజ. డైట్ కళాశాల వద్ద మార్కెట్ పనులను పరిశీలించి అక్కడ కొద్దిసేపు మంత్రి వాటర్ క్యూరింగ్ చేశారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహులు, కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఈఈ స్వామి, డీఈ సంధ్య అధికారులు ఉన్నారు.



మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కూరగాయాల విక్రయదారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# జిల్లాలో మహిళల అక్షరాస్యత శాతం పెంచేందుకు కృషి చేయాలి:కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మే 11 ప్రభాతవార్త:**జిల్లాలోమహిళల అక్షరాస్యత శాతం పెంచేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళా అక్షరాస్యత పెంచేందుకు 50వేల మంది మహిళలను గుర్తించి అక్షరభ్యాసం కొనసాగుతున్న సందర్భంగా గురువారం మధ్యాహ్నం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వయోజన విద్య సంచాలకులు ఊషారాణి కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళల అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని, మహిళా అక్షరాస్యత పెంచేందుకు ఇది సరైన సమయంగా గుర్తించామన్నారు. విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు వారి ఇంట్లో ఉన్న మహిళలకు అక్షరాలు నేర్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అందుకు అవసరమైన పుస్తకాలు, వర్క్ షీట్స్, మెటిరీయల్స్ అందజేసినట్లు తెలిపారు. 35 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా సమాఖ్య, ఉపాధి హామీ మహిళలను గుర్తించి అక్షరాలు నేర్పించడం, చదవడం, రాయడం నేర్పించాలన్నారు. 90 రోజుల శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్ అందించాలన్నారు. రాబోవు రోజుల్లో డిజిటల్ విద్య సైతం నేర్పించే విధంగా చర్యలు ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వయోజన విద్య డైరెక్టర్ ఊషారాణి, ఉప సంచాలకులు నాగలక్ష్మి, డీడీ వీరభద్రరావు, జిల్లా వయోజన విద్య అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పీడీడీఆర్‌డీఓ నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

# జైలును సందర్శించిన సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి సబిత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త:**జిల్లా కేంద్రంలోని జైలును గురువారం జిల్లా సీనియర్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత అకస్మిక తనిఖీ చేశారు. ఖైదీల కోసం జైలులో కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వంటశాలలను సందర్శించి ఖైదీలకు అందిస్తున్న ఆహారం గురించి, వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయలను పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి ఖైదీలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఖైదీల కోసం జైలు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖైదీలకు ఉన్న హక్కులపై జడ్జీ అవగాహన కల్పించారు. బెయిల్ ఫిటిషన్ కోసం న్యాయవాదులను నియమించుకోలేని స్థోమత లేని ఖైదీలను ప్రభుత్వ న్యాయవాది ద్వారా బెయిల్ ఫిటిషన్ దాఖలు చేసేందుకు న్యాయవాధిని నియమించారు. ఆమె వెంట సబ్ జైలు జైలర్ నాగరాజ్, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది తదితరులు ఉన్నారు.



సబ్ జైలును పరిశీలిస్తున్న సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి సబిత

## రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలి...

**కల్వకుర్తి, మే 11 ప్రభాతవార్త:** రైతులకు ఏకకాలంలో రూ.1లక్ష రుణమాఫీ చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రూ.1 లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తామని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రుణమాఫీ నాలుగు విడతల్లో చేస్తామని, ఈ రోజు వరకు కూడా ఒక విడత కూడా పూర్తి చేయలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న రూ.1లక్ష లోపు రుణమాఫీ కోసం రైతులు కళ్లకు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నప్పటికి రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మొత్తం ఒకేసారి లక్ష లోపు రుణాలను మాఫీ చేయాలన్నారు. లేకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, సీ.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, నాయకులు చెన్నయ్య, లక్పతీ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాల

## కంటి వెలుగు ప్రారంభించిన సర్పంచ్

**కల్వకుర్తి, మే 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని గురువారం గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య, ఎంపీటీసీ శోభా శేఖర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగుతు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండనున్నాయని, అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు కె.రవిగౌడ్, నాగమణి, సాయమ్మ, కోఆప్షన్ సభ్యులు బాల్ జంగయ్య, ఎం.నరేష్, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, డాక్టర్ శరత్‌కుమార్‌రెడ్డి, అప్తాలామిస్ట్ జగదీష్, ఎంపీహెచ్ఎస్ యశోద, ఎంపీహెచ్ఎ సూర్యకళ, పీ.శ్రీశైలం, ఎముక యాదయ్య, ఈదమయ్య, ఆశా వర్కర్ సదాలక్ష్మి, సుభద్ర, హుసేనమ్మ తదితరులు ఉన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## పీఎం విశ్వకర్మ కౌషల్ సమ్మాన్ సభను విజయవంతం చేద్దాం...

**వెల్దండ, మే 11 ప్రభాతవార్త:** ఈ నెల 15 సోమవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సభను విజయవంతం చేద్దామని నాగర్‌కర్నూల్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గన్నోజు నరేష్‌చారి తెలిపారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్యచారి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్‌చారి మాట్లాడుతూ సమావేశానికి విశ్వకర్మలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. సంప్రదాయ, హస్త కళలు, నమ్ముకొని దశాబ్దాలుగా భారతదేశానికి గుర్తింపు తెచ్చిన విశ్వకర్మల సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రధాని మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మల సీతరామన్ పార్లమెంట్‌లో పీఎం విశ్వకర్మ కౌషల్ సమ్మాన్ పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఈ పథకంతో విశ్వకర్మలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సమావేశంలో నాయకులు పాండురంగాచారి, రమాచారి, జంగయ్యచారి, సత్యనారాయణ, చెన్నయ్యచారి, విశ్వరూపచారి, కృష్ణామాచారి, ప్రసాద్‌చారి, రాజేంద్రచారి, శివచారితో పాటు తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గన్నోజు నరేష్‌చారి

## పీయూ ఎంబీఏ విద్యార్థులకు ప్లేసమెంట్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే11, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ విభాగంలోని మార్కెటింగ్ విద్యార్థులు కల్యాణ్‌బాబు, వేదవ్యాస్‌కు ఏషియన్ పెయింట్స్ ఇటీవల నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికయ్యారు. టాస్క్ నుంచి సమాచారాన్ని విద్యార్థులకు అందజేస్తున్న సిరాజుద్దీన్, టాస్క్ పీయూ కో ఆర్డినేటర్ డాక్టర్ సీ ప్రవీణ, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ ఎస్ఎన్ అర్జున్‌కుమార్ సహాయ పడ్డారని విద్యార్థులు ఉపకులపతికి తెలియజేశారు. గురువారం పీయూలో జరిగిన ఓ కార్యక్రమంలో వీసీ ఎల్‌బీ లక్ష్మీకాంత్‌రాథోడ్ వీరిని అభినందించారు. ఏషియన్ పెయింట్స్ వారు ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ రిటైల్ సేల్స్ పోస్ట్ ఆర్డర్ కాపీలను ఇద్దరికీ అందజేశారు. కార్యక్రమంలో పీయూ ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు ఎల్ విజయ్ పాల్గొన్నారు.



ఆర్డర్ కాపీలను అందజేస్తున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

## రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడుకు ఉచితంగా అందించాలని తహసీల్దార్‌కు వినతి...

**వెల్దండ, మే 11 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడుకు ఉచితంగా అందించాలని ధర్మసమాజ్ ఆధ్వర్యంలో శశికుమార్, నాగేష్, శంకర్‌లు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగమని, అలాంటి గ్రంథం పట్ల నూటికి 90శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమవు తుందని, దీని వల్ల ప్రజా జీవి తం అన్ని రంగాల్లో అభివృద్ధి లేక అదోగతి పాలవుతున్నారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు అవకాశాల్లో ముందడుగు వేసి భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగాన్ని అందరికి ఉచితంగా అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో జగన్, శ్రీశైలం, రమేష్ తదితరులు ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ధర్మసమాజ్ సభ్యులు

## బిసిలకు 60 శాతం రిజర్వేషన్లు కల్పించాలి..

### అంబేద్కర్ భవనంలో జిల్లాస్థాయి బిసిసేన సమావేశం

### పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి క్రిష్ణయాదవ్, రాష్ట్ర కార్యదర్శి జెవిరావు

**నారాయణపేట ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో 80 శాతానికి పైగా ఉన్న బిసిలు ఈసారి ఎమ్మెల్యేగా బిసి వ్యక్తిని గెలిపించాలని కోరారు. నారాయణపేట నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్క పార్టీలు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు 80 శాతానికి పైగా ఉన్న బిసిలు నారాయణపేట నియోజకవర్గ కేంద్రంలో బిసిలకే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని బిసి సేననుంచి ప్రతి ఒక్క పార్టీని డిమాండ్ చేశారు. నారాయణపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రతిఒక్క పార్టీలో బిసిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకపోతే మా బిసి సేన తపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమిస్తామన్నారు. ప్రతి ఒక్క రాజకీయ పార్టీలకు సవాల్ చేశారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ ఉడ్మల్‌గిద్ద, నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బాల్‌రాజ్ యాదవ్, పట్టణ నాయకులు రాజేష్, రాకేష్ పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి..

**ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జెపిఎస్‌లుగా ప్రమోట్ చేయాలి**

**సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి**

**గద్వాల ప్రతినిధి, మే11 ప్రభాతవార్త:** గత 14రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వారి సమస్యలను పరిష్కరించి తక్షణమే సమ్మె విరమింపజేయాలని సిపిఎం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరం దగ్గరికి వెళ్లి వారికి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీకార్యదర్శులు 2019ఏప్రిల్ నుండి వివిధ గ్రామ పంచాయతీలో పని చేస్తున్నారని నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రొబేషన్ కాలం ఏప్రిల్ 2022కే పూర్తయిందని అయినా మరొక్క సంవత్సరం పెంచుతూ ప్రభుత్వం జిఓ తీసుకువచ్చిందని ఆ గడువు కూడా 2023 ఏప్రిల్ 11 తేదీతో ముగిసిందని ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీ ప్రకారం వారిని రెగ్యులర్ చేయనందున సమ్మె చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వ్యవస్థ ఉండకూడదన్న ముఖ్యమంత్రి మాటలు ఆచరణలో అమలు చేయడం లేదని నాలుగేళ్ల ప్రొబేషన్ కాలం గడువు పూర్తయినప్పటికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ గ్రామాలకు అనేక అవార్డులు కూడా వీరి సేవల ఫలితంగా వచ్చాయని తెలిపారు. స్థానిక సంస్థల్లో వీరి పాత్ర చాలా కీలకమైందని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీరందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, ప్రస్తుతం పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులందరిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌లో భాగంగా పరిగణించి వీరిని కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల కేడర్ స్ట్రెంత్‌ని నిర్ధారించి ప్రకటించాలని అన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాల నుండి కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని, జిఓ నంబర్ 317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర బదిలీలు, స్పౌస్ బదిలీలు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన వీరి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సింది పోయి ఉద్యమాలను అణిచివేసే విధంగా బెదిరింపులకు పాల్పడుతూ తొలగిస్తామని నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్య విదర్ధమని సమస్యల పరిష్కారం కోసం పోరాడే హక్కు అందరికి ఉంటుందని సంఘాలు పెట్టుకుని పోరాటం చేస్తున్న వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే వారి యూనియన్ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సామరస్య పూర్వకంగా సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామితో పాటు జిల్లా కమిటి సభ్యులు వివి నరసింహ, నాయకులు సవరన్న, రాజేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి

# హజ్ యాత్ర పవిత్రమైనది..!

### - నిష్టగా నియమాలు పాటించాలి - మౌలానా మహమ్మద్ తస్లీం అన్సారి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త:** హజ్ యాత్ర పవిత్రమైనదని, ఇస్లాం చూపిన మార్గంలో హజ్ యాత్రలో నిష్టగా నియమాలు పాటించి అల్లా కృపకు పాత్రులు కావాలని మహబూబ్‌నగర్ జిల్లా కౌరంపేట మదర్సా అధ్యక్షులు మౌలానా తస్లీం అన్సారీ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్‌లో హజ్ యాత్రికులకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మౌలానా తస్లీం అన్సారీ హజ్ యాత్ర నియమనిబంధనలు, హజ్ యాత్రలో పాటించాల్సిన పద్దతులను కళ్లకు కట్టినట్లు వివరించారు. మానవ జన్మలో హజ్ యాత్ర పవిత్రమైందని, అల్లా కృపతో ఈ యాత్రకు సన్నద్దమైన వారు ఖచ్చితంగా నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు పోవాలన్నారు. తెలియని ఎన్నో అంశాలను తెలుసుకొని హజ్ యాత్ర పూర్తి చేసుకోవాలన్నారు. హజ్ యాత్ర అవకాశం దొరకడం ఎంతో అదృష్టమని, ఆ అదృష్టాన్ని ఇస్లాం చూపిన మార్గంలో పూర్తి చేస్తే అల్లా కృపకు పాత్రులు అవుతారన్నారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఫరీద్ అహ్మెద్ హజ్ ఉమ్రాకు సంబంధించిన అంశాలను వివరించారు. హజ్ యాత్రకు సంబంధించిన ఏ సమాచారమైన తమను సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మొహమ్మద్ సాధిక్ పాషా, జామ మస్జీద్ కమిటీ అధ్యక్షులు జైనులఆబిదీన్, హజ్ సొసైటీ బాధ్యులు మొహమ్మద్ ఇబ్రహీం, ఆసీఫ్, మొహమ్మద్ మహబూబ్ అలీ, మొహమ్మద్ శంషీర్ ఖాన్, సయ్యద్ అజీముద్దీన్, అబ్దుల్ షుకర్, షేక్ మౌలాపీర్, మోబిన్ ఖాన్, తహీరుద్దిన్, ఏజాజ్ అహ్మెద్, జిల్లా హార్స్ సొసైటీ ప్రచార కార్యదర్శి షేక్ నూరల్ హఖ్, హజ్, ఉమ్రా యాత్రికులు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు మౌలానా తస్లీం అన్సారీ

# రాష్ట్రస్థాయిలో జడ్చర్ల పేరు ప్రఖ్యాతలు..

**ఫస్ట్ ర్యాంకు సాధించడం గర్వకారణం**

**మణిదీపిక ఉన్నత చదువులుకు చేయూతనిస్తాం**

**ఇంటర్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన అమ్మాయికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందనలు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణానికి చెందిన ఫణిరాజ్‌గౌడ్ సుభాషిణి దంపతుల కుమార్తె తోక మణిదీపిక ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమర్యాంకు సాధించడంపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందించారు. ఫస్ట్‌ర్యాంక్ సాధించి జడ్చర్ల పేరు ప్రఖ్యాతలను రాష్ట్రస్థాయిలో నిలపడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో మణిదీపికను బొకే, శాలువాతో సన్మానించారు. ఆమె ఉన్నత చదువులకు చేయూతనందిస్తానని భరోసానిచ్చారు. ఉన్నత చదువులు చదువుతూ మన ప్రాంతానికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మాయిలు బాగా చదవాలని చదువుతోనే జీవితాలు బాగుపడతాయని చెప్పారు. అమ్మాయిలు అందరూ చదవాలని అందరూ ఎదగాలని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నదన్నారు. నూతన గురుకులాలను స్థాపించి కెజి టు పిజి ఉచిత విద్య అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదన్నారు. పేద విద్యార్థులకు గురుకులాల్లో కార్పోరేట్ స్థాయివిద్య అందుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మణిదీపికను అభినందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# పోలీసు అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**నారాయణపేట ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లాలో బ్లూ కోట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి గురువారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో ఈ లెర్నింగ్ సెంటర్‌లో ఐటి కోర్ ఎస్సై సునిత ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పౌర సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్, పెట్రో కార్స్ సిబ్బంది ముందుండాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కాపాడాల్సిన బాధ్యత పోలీస్ వ్యవస్థపై ఉందని అందుకు బ్లూకోర్ట్స్, పెట్రో కార్స్ సిబ్బంది ఆపద సమయంలో అప్రమత్తంగా ఉంటూ డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు వేగవంతమైన స్పందన కలిగి ఉండి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం చేయాలని తెలిపారు. అలాగే నేరాలు జరగకుండా నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయాలని, నేరాల నియంత్రణలో భాగంగా పోలీసు వాహనాలకు సైరన్ వేసుకుని పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు రక్షణ కల్పిస్తూ పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని అలాగే ప్రస్తుతం జరుగుతున్న సామాజిక అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిధిలోని బ్లూ కోట్స్, పెట్రోకార్స్ అధికారులు, సిబ్బంది ఐటికోర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ అధికారులకు ఒకరోజు శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త:** జూన్ 11న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో సంబంధిత అధికారులు, పరీక్ష కేంద్రాల కో ఆర్డినేటర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1 పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ , సిసి కెమెరాలు, సీటింగ్, మరుగుదొడ్లు, మెడికల్ సిబ్బందిని తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో 7 పరీక్షా కేంద్రాలలో 2132 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అవసరమైన వాహనాలను సమకూర్చాలని రవాణాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు కేటాయించిన అభ్యర్థులకు సీటింగ్ ఏర్పాట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల మేరకు చేపట్టాలని అన్నారు. అనంతరం సెంటర్ వారిగా అదనపు కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో ఆర్డీఓ రాంచందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నర్సింగ్‌రావు, సెంటర్ల కో ఆర్డినేటర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




అధికారులతో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆల ప్రతీరెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే11, ప్రభాతవార్త :** లండన్ పర్యటనకు వెళ్లిన మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కూతురు ఆల ప్రీతిరెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రీతిరెడ్డి చదువు ఉద్యోగ విషయాలపై ఆరా తీశారు.



## పిడుగు పడి పాడి ఆవు మృతి...

**వెల్దండ, మే 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఈదు రుగాలులు, ఊరుములు మెరుపులతో కూడిన వర్షం కురియడంతో పాటు పిడుగు పడటంతో చెట్ల వెంకటయ్యకు సంబంధించి పాడి ఆవు మృతి చెందినది. మృతి చెందిన పాడి ఆవు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని, జీవనోపాధిగా ఉన్న పాడి ఆవు మృతి చెందడంతో ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరారు.



## గొర్రెల పంపిణీపై అవగాహన సమావేశం



**వెల్దండ, మే11 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలపంపిణీని లబ్దిదారులు సద్వినియోగంచేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్, పశువైద్యులు శ్యాంసుందర్ తెలిపారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి, కుప్పగండ్లగ్రామాల్లో ఆయాగ్రామాల సర్పంచ్‌లు, గ్రామసంఘం అధ్యక్షులతో ఎంపీడీఓ శ్రీనివాసులు, పశువైద్యులు శ్యాంసుందర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది నరేష్‌రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## ధరణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### -అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 11 ప్రభాతవార్త:** ధరణిలో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావట్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధరణి పెండింగ్ ఫిర్యాదులపై ఆర్డీఓలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీలింగ్, ఇనాం, అసైన్డ్, వివిధ పట్టాల్లో జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో పెండింగ్‌లో ఉన్న 5137 ఉన్నాయని, వాటి పరిష్కారం ఎలా అనే విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణిలో పేరు, భూమి స్వభావం, భూమి వర్గీకరణ, భూమిరకం, పరిది దిద్దుబాటు, మిస్సింగ్ సర్వే నెంబరు, సబ్ డివిజన్ నెంబర్, నేషనల్ ఖాతా నుంచి పట్టాకు భూమి బదిలీ వంటివి మార్చుకోవడానికి ధరణిలో నమోదు చేసుకున్న ఫిర్యాదులను తహసీల్దార్లు వెంటనే పరిష్కరించి కలెక్టర్ లాగిన్‌కు చేరవేయాలని ఆదేశించారు. ఆర్డీఓలు తమ మండలాల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ధరణి సమస్యల పరిష్కారానికి వేగవంతంగా కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాల్‌రాజు, రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఐకెపి సెంటర్‌ను పరిశీలించిన సివిల్ సప్లై డిఎం

**మద్దూరు, మే 11 ప్రభాతవార్త :** మద్దూరు మండలంలోని గొర్లోనిబావి ఐకెపి సెంటర్‌లో జిల్లా సివిల్ సప్లై డిఎం అతిరామ్ నాయక్ అకస్మాత్తుగా తనిఖీలు చేశారు. కొన్ని వరి బస్తాలను తూకం చేసి చూశారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఏ రోజు పంపించిన లోడుకు సంబంధించిన డాక్యుమెంట్ సేకరించి డాటా ఎంట్రీ చేయాలని బుక్ కీపర్‌ను ఆదేశించారు. మిల్లర్లతో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. రైతులు వడ్లుతూకం అయిన వెంటనే డాక్యుమెంట్లు ఇవ్వాలని అన్నారు. ఈ తనిఖీల్లో డిపిఎం మాసన్న, ఎపిఎం నారాయణ పాల్గొన్నారు.



## వివాహ కార్యక్రమాలకు హాజరైన డికె అరుణ

**కెటిదొడ్డి,మే 11 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని కెటిదొడ్డి మండల పరిధిలోని నందినె గ్రామంలో జరిగిన వివాహాలకు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హాజరయ్యారు. కార్యక్రమంలో గద్వాల మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మిచెడు ఆనంద్, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, నందిన్నె మహాదేవ్ పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**అయిజ,మే 11 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన నేసమైల ఈశ్వర్ (56) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన గురువారం ఉదయం 6.30 గం.లకు బహిర్భూమికి వెళ్లి కృష్ణవేణి పాఠశాల సమీపంలో ఉత్తనూరు వాటర్ పరమేష్ నూతనంగా నిర్మిస్తున్న ఇంటి మెట్లకు ఉరి వేసుకున్నాడని తెలిపారు. పరమేష్ తమ్ముని కుమారుడు ఇది గమనించి సమాచారం ఇచ్చారని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. మృతుని కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వైష్ణవికి ఎమ్మెల్యే ఆల అభినందన

**మూసాపేట, మే11, ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రానికి చెందదిన వైష్ణవి ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించింది. ఈమేరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వైష్ణవిని గురువారం అభినందించారు. సర్కార్ బడిలో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని కొనియాడారు. చిన్నారి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



## బూడిదపాడు దేవాలయంలో గరుడస్థంభం ఏర్పాటుకు రూ. 50 వేల విరాళం అందజేసిన ఎంపిపి

**వనపర్తి ప్రతినిధి,మే 11 ప్రభాతవార్త :** బూడిదపాడు గ్రామంలో ధ్వజస్తంభము బొడ్రాయి పండగ సందర్బంగా ఈ కార్యక్రమా కోసం పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డి దేవాలయానికి రూ. 50 వేల విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని వారణాసి ఓం ప్రకాష్‌చారి ద్వారా గురువారం గ్రామ పెద్దలకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో శివారెడ్డి, హరిశంకర్‌రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ,యువమోర్చా జిల్లా అధ్యక్షులు అనుజ్ఞరెడ్డి, జ్ఞానేశ్వర్ యాదవ్, సురెందర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శంకర్‌నాయుడు, సర్పంచ్ మోహన్ నాయుడు, బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పెద్దలు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెద్ద మనసుతో విరాళం అందజేసిన పెద్దమందడి ఎంపిపి మెఘారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ మెగారెడ్డి చేస్తున్న ప్రయత్నానికి దేవుడు సహకరించి అంతా మంచి జరిగే విధంగా అనుగ్రహించాలని బూడిదపాడు గ్రామస్తులు దీవించారు.

## విన్నర్‌గా మక్తల్.. రన్నర్‌గా కొత్తకోట టీం..

**- ముగిసిన ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఉమ్మడి జిల్లా పోటీలు - బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఆల**

**కొత్తకోట, మే11, ప్రభాతవార్త :** కొత్తకోటలలో ఆరోగ్య క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈమేరకు ముగింప్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతల టీంకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విన్నర్‌గా నిలిచిన మక్తల్ టీం ఎమ్మెల్యే ఆల తన సొంతంగా రూ.లక్ష నగదు బహుమతిగా అందజేశారు. రన్నర్‌గా నిలిచిన కొత్తకోట టీంకు రూ.50వేలను కొత్తకోట సింగిల్ విండో ఛైర్మన్ వంశీధర్‌రెడ్డి తన సొంతంగా స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీర కంగా కూడా ధృడంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరి అని చెప్పారు. గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విన్నర్ టీంకు ట్రోఫీతోపాటు నగదును ఎమ్మెల్యే అందజేశారు.



ట్రోఫీతోపాటు నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

## అమ్మపల్లి కావలి గుడిసెల ఆంజనేయస్వామి ఆలయానికి మంత్రి నిరంజన్‌రెడ్డి రూ. 51 వేల విరాళం

**పెద్దమందడి,మే 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అమ్మపల్లి కావలి గుడిసెలలో నిర్మిస్తున్న ఆంజేయస్వామి ఆలయానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి 51 వేల విరాళం అందజేశారు.గురువారం ఆంజనేయస్వామి దేవాలయ ప్రతిష్ట కోసం నిర్వహించిన ప్రత్యేక పూజలో మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొని నగదు అంజేశారు. కార్యక్రమంలో అమ్మపల్లి సర్పంచ్ రమేష్‌యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్‌రెడ్డి, మద్దిగట్ల మాజీ సర్పంచ్ పుట్టమొని నారాయణ, అమ్మపల్లి మద్దిగట్ల గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు

## మత్స్య సంఘం డైరెక్టర్ల ఎంపిక ఏకగ్రీవం

**మక్తల్,మే 11 ప్రభాతవార్త :** మత్స్య పారిశ్రామిక సంఘం నూతన సొసైటీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా డైరెక్టర్ల ఎంపిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి లావణ్య తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఉపసంహరణకు గురువారం చివరి తేదీ కాగా ఏకగ్రీవం చేసేందుకు ఇతర సభ్యులు తమ నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో తొమ్మిది మంది డైరెక్టర్ల ఎంపిక ఏకగ్రీవం అయింది. డైరెక్టర్లుగా కోళ్ల వెంకటేష్, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి, నర్సింలు, చందాపురం శేఖర్, వల్లంపల్లి లక్ష్మణ్, కర్ని గోపి, వాకి టి శ్యామ్, సత్యమ్మ, వాకిటి పాపమ్మలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు దేవసూగూరు సురెం దర్, వాకిటి శ్రీనివాస్, వాకిటి బాబు, వాకిటి అంజయ్య, కావలి శ్రీహరి, కల్లూరి రవికుమార్, మామిళ్ల పృథ్విరాజ్, వాకిటి రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



డైరెక్టర్లుగా ఏకగ్రీవమైన వారికి నియామక ఉత్తర్వులు అందజేస్తున్న దృశ్యం

## మిత్రులు కలిసిన వేళ..





వర్కటం జగన్నాథ్‌రెడ్డిని కలిసిన యువరాజ్‌సింగ్, సినీనటుడు శ్రీకాంత్

**మక్తల్,మే 11 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని వర్కటం జగన్నాథ్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో వర్కటం మిత్రులు క్రికెట్ యువరాజ్‌సింగ్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మెంబర్ వెంక ప్రతాప్, సినీ నటుడు శ్రీకాంత్‌లకు మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి తమ ఫామ్‌హౌస్‌లో విందు ఏర్పాటు చేశారు. వీరంతా కలిసి గతంలో హైదరాబాద్‌లో అండర్ 19 క్రికెట్ ఆడడం జరిగింది.

# కోటకొండ ప్రాంతానికి మండలాన్ని మంజూరు చేయించాలి

### సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. హన్మేష్‌చారి దీక్షలకు నారాయణపేట ఎంపిపి ఎ. శ్రీనివాస్‌రెడ్డి సంఘీభావం





దీక్షకు మద్దతు తెలుపుతున్న దృశ్యం

**మక్తల్,మే 11 ప్రభాతవార్త :** కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో కోటకొండ గ్రామ పంచాయతీ దగ్గర రిలే నిరాహార దీక్షలను రెండవ రోజు సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. హన్మేష్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి కోటకొండ ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షిస్తే వెంటనే కోటకొండ ప్రాంతానికి మండలాన్ని మంజూరు చేయించాలన్నారు. లేదా ఎందుకు ప్రకటించరాదో చెప్పాలన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే అనుకుంటే కొడంగల్ నియోజకవర్గానికి మూడు మండలాలు వచ్చాయి. నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి తలచుకుంటే సునాయాసగా మూడు మండలాలు తేగలుగుతాడు. కానీ మండలాలు తెచ్చే చిత్తశుద్ధి ఎమ్మెల్యేకు లేదు. అందుకే కోటకొండ మండలాన్ని ఏర్పాటు చేసేంత వరకు నిర్విరామంగా ప్రతి ఒక్కరు ఈ రిలే దీక్షలో పాల్గొని, కోటకొండ మండలాన్ని సాధించుకోవాలన్నారు. మండలాన్ని సాధిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంకా మెరుగైన సౌకర్యాలు వస్తాయన్నారు. వక్తలుగా ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి.రాము, బిజెపి రాష్ట్ర నాయకులు కెంచి శ్రీనివాసులు మాట్లాడుతూ నారాయణపేట ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి కోటకొండ మండల సాధన ఉద్యమానికి నేను సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానన్నందుకు అచలపక్ష నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే కోటకొండ మండలం ఏర్పాటు చేయాలని అన్నారు. దీనికి అచలపక్ష నాయకులు ఎంపిపికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు జెండాలు పక్కన పెట్టి కోటకొండ మండల సాధన ధ్యేయంగా పని చేస్తున్నందున ఈ ఉద్యమానికి అన్ని వర్గాల మద్దతు తెలియజేయాలన్నారు. రెండవ రోజు సిపిఐ ఎంఎల్ ప్రజాపథా కోటకొండ గ్రామ కమిటి దీక్షలో కూర్చోగా, ఎదురింటి నరసింహ అధ్యక్షతన కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి, సిపిఎం నాయకులు బలరాం, దస్తప్ప, బిజెపి నాయకులు సాఖ ప్రవీణ్, గొల్ల చెన్నప్ప, పేట మోహన్, ప్రజపంథా పార్టీ నాయకులు బి. యాదగిరి, జి. వెంకట్‌రాములు, హాజీ, ఎ. రాములు, సౌజన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ. రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం తరపున డి. కృష్ణయ్య మద్దతు ఇస్తామని తెలిపారు. మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు బహూకరించిన జిల్లా కలెక్టర్





ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పుస్తకాలు అందజేసి అభినందిస్తున్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,మే 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో 10/10 ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కలెక్టరట్ సమావేశ హాలులో జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ రెసిడెన్షియల్‌లో చదివిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు బహూకరించి అభినందించారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి జడ్పీ హైస్కూల్ ఉండవెల్లి ఎస్. సానియా, టిఎస్ రెసిడెన్షియల్ బాలుర హైస్కూల్ బీచుపల్లి నుండి కె. శివకుమార్, కె. శివ, కురవ లక్ష్మణ్, కురువ పరశురాముడు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియ్ బాలికల హైస్కూల్ గట్టు బోయ మనీషా, టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ బాలుర గద్వాల ఎండి అల్తాఫ్ పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నారని, పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విద్యలో ప్రతిభ కనబరిచిన 7 మంది విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో జిల్లా 10/10 సాధించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో పై చదువుల్లో ర్యాంకులు సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని, వారికి తగిన ప్రోత్సాహం అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ సిరాజుద్దిన్, ఎంఈఓలు, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గతంలో ఊర్లలో ఒకవైపు చెత్తకుప్పలు మరోవైపు పెంటకుప్పలు

### పల్లెబాట కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి



పల్లెబాటలో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి



పల్లెబాటలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మహ్మదాబాద్,మే11 ప్రభాతవార్త:**గతంలో గ్రామాలు అపరిశుభ్రంగా ఒకవైపు చెతకుప్పలు మరోవైపు,పెంటకుప్పలు ఉండేవని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గ్రామాల రూపురేఖలు మారాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గండీడ్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పెద్దవార్వాల్, చిన్నవార్వాల్, రుసుంపల్లి, లింగాయపల్లి, ఆసిరెడ్డిపల్లి, కొమ్మిరెడ్డిపల్లి, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. పల్లెల్లో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ గ్రామాలలో ఏ అభివృద్ధి చేశాము అని చెప్పుకుంటూ ఇంకా ఏమి అభివృద్ధి పనులు కావాలని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని, అలాగే రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తెచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవి,జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

**- ప్రమాదబీమాతో బాధిత కుటుంబాలకు భరోసా**
**- కొత్తకోటలో కార్యకర్త ఇంటికి వెళ్లి బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఆల**

**కొత్తకోట, మే11, ప్రభాతవార్త :** కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. కొత్తకోట పట్టణంలోని 9వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుమ్మరి బాలయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన బీమా చెక్కు రూ.2లక్షలను గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, కార్యకర్తలు పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు.



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

# యువత గెలుపోటమలను స్ఫూర్తిగా తీసుకోవాలి..

### ఎంపిపి తూడిమెగారెడ్డి .. సవాయిగూడెంలో సానే బక్కారెడ్డి నాంచారమ్మల స్మారకార్థం..

### జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.. ప్రథమ విజేతకు రూ. 50 వేలు..


### ద్వితీయ విజేతకు రూ. 25వేల నగదు బహుమతి

**వనపర్తి ప్రతినిధి,మే 11 ప్రభాతవార్త :** యువత గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వనపర్తి నియోజకవర్గ నాయకులు పెద్దమందడి ఎంపిపి తూడిమెగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి మండలం గ్రామంలో ఎంపిపి కిచ్చారెడ్డి తల్లిదండ్రులైన సానే బక్కారెడ్డి నాంచారమ్మల స్మారకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపిపి మెగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దాదాపు 40 జట్లు క్రీడల్లో పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన ప్రథమ విజేతకు రూ. 50 వేల నగదు, ద్వితీయ విజేతకు రూ. 25 వేల నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని ఎంపిపిలు మెగారెడ్డి కిచ్చారెడ్డిలు తెలిపారు. యువత తరచుగా క్రికెట్ పోటీలలో పాల్గొనాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయని స్నేహపూరితమైన క్రీడలు మనిషి ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు ఐ.సత్యరెడ్డి, సాయిచంద్‌రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రాఘవేందర్, సాగర్, శివ యాదవ్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపిపి

## వివాహ కార్యక్రమాలకు గొంగళ్ల రంజిత్‌కుమార్



**కెటిదొడ్డి,మే 11 ప్రభాతవార్త :**నియోజకవర్గంలోని మండల పరిధిలోని ఈర్లబండ, చింతకుంట గ్రామాలలో జరిగిన వివాహాలకు నడిగ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ హాజరయ్యారు. ఆయనతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**నవాబ్‌పేట,మే 11 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సాకలి వీరన్న కుమారుడు ప్రమాదవశాత్తు పైనుండి కిందపడి వెన్నుపూస విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు బాధితున్ని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.



## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే తనయుడు



**కెటిదొడ్డి,మే11 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గట్టు మండలంలోని ఆరగిద్ద, గొర్లఖాన్‌దొడ్డి, తుమ్మలపల్లి గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాకేత్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన వధూవరులకు కానుకను అందజేశారు. కార్యక్రమంలో గట్టు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణకుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



**నవాబ్‌పేట,మే 11 ప్రభాతవార్త :** నవాబ్‌పేట మండలం పోమాల్ గ్రామ సర్పంచ్ కొండానోల్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో చింతకింది వెంకటయ్య పద్మమ్మ దంపతుల కుమార్తె చింతకింది మమత తల్లిదండ్రులకు పట్టువస్త్రాలు పెట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండానోల్ల కృష్ణయ్య, మండల బిఆర్ఎస్ కార్యదర్శి కొండనోళ్ల లక్ష్మి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గుట్టమీది నర్సింలు, గ్రామ బిఆర్ఎస్ యువ నాయకులు యు.రమేష్‌గౌడ్, అర్జున్,కొండనోళ్ల అలివేలు, నర్సింహులు,రమేష్,కె.వినయ్,కె.వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



బొడ్రాయి ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్ మే11,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామ ప్రజలంద రూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆ ర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## భూతగాదాలతో ఇరువర్గాల ఘర్షణ



**చౌడపూర్ మే11,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో 2.2 ఎకరాల భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య పరస్పరం దాడులు చేసుకున్నారు.ఫిర్యాదుదారుడు గజ్జి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం...మల్కారపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 99,2.2 ఎకరాల భూమి విషయంలో కోర్టులో కేసు ఉన్నప్పటికి,దాయా దుల వర్గం ట్రాక్టర్‌తో దున్నేటప్పుడు,అడ్డుకోవడంతో గజ్జి మల్ల య్య కుటుంబ సభ్యులపై దాయాదులు కర్రలు,కారంపొడితో దాడులు చేశారని సర్జికల్ బ్లేడ్లతో మల్లయ్య కుటుంబ సభ్యుడిపై దాడి చేయగా గొంతు ,పొట్టపై గాయాలయ్యాయని దాడి చేసిన వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండ ఉంటుంది -మంత్రి మల్లారెడ్డి



మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు రెండు లక్షలు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఫకీర్ టెక్యాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వాద్య కృష్ణ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలను గురువారం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా మృతుడి భార్య మం జులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మం డల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రమేశ్, సర్పంచులు కొంతం వెంకట్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్య క్షుడు పవన్ నాయక్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ మహేందర్ నాయ క్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ మోహన్‌రెడ్డి



కందనెల్లిలో బోరు వేయిస్తున్న సర్పంచ్

**పెద్దేముల్, మే 11, ప్రభాతవార్త:**
గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ టీ.మోహన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉన్నందున గురువారం సర్పంచ్ మోహన్‌రెడ్డి బోరు వేయించారు. ఈ సందర్భంగా టీ.మోహ న్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రభుత్వ హయంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని, అందుకు సరిపడా నిధులు మంజూరు చేయ డం అభినందనీయమని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ను దశల వారిగా నెరవేరుస్తున్నామని అన్నారు. పార్టీల కతీతం గా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అందుకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. గ్రామస్థులు సహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని, కందనెల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ అనంతయ్య, గ్రామస్థులు మున్నాబాయ్, రమేష్‌కుమార్, శ్రీనివాస్, మొగులప్ప, పెంటయ్య, యేసప్ప, బి.శ్రీనివాస్, అంజిలప్ప, నర్సమ్మ, అమృతమ్మ పాల్గొన్నారు.

## జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలో మహిళా సాధికారత కోసం జిల్లా కేంద్రం యందు కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఉద్యోగ నియమకానికి అర్హులైన స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు వయోపరిమితి 25 సంవ త్సరాల నుండి 35 సంవత్సరాల ఎస్టి,ఎస్సి,బిసి అభ్యర్థులకు 5 సంవత్సరాల సడలింపు ఉంటుందని అభ్యర్థుల అప్లికేషన్ ఫారాలను ఈ నెల 12 నుండి స్వీకరించబడతాయని ఆమె పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్‌తో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని సంబంధిత సర్టిఫికేట్ జత చేసి కలెక్టరేట్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాల యం రూమ్ నెంబర్ ఎస్-9లో దరఖాస్తు ఫారమ్‌ను సమర్పిం చవలేను దరఖాస్తులు సమర్పించడానికి చివరి రోజు ఈనెల 26 మరింత సమాచారం కోసం మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యా లయమును సంప్రదించాలని లేదా టెలిఫోన్ నెంబర్లను 9866168198,919849672296 సంప్రదించాలన్నారు.

# బస్తీ దవాఖానాలతో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:**
ప్రజలకు సత్వరమే కార్పొరేటు స్థాయి వైద్యసేవలు అందించేందుకు ప్రతి బస్తీలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నా రు. పోచారం మున్సిపల్ యంనంపేట్, పోచారం గ్రామాల్లో గురువారం మంత్రి మల్లారెడ్డిచే బస్తీ దవాఖానాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మున్సి పల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా వార్డుల్లో దాదాపు 20 లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోచారం, యంనంపేట్‌లో బస్తీ దవాఖానాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు తక్షణమే వైద్యసేవలు అందించడానికి అందుబాటులో దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటిని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలనిఆయన కోరారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్‌వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి, బద్దం మమత, సింగిరెడ్డి సాయిరెడ్డి, చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అక్రం



పోచారంలో బస్తీ దవాఖానాను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

అలీ, ఏఈ. నరేశ్, మేనేజర్ నర్సింహులు, పిహెచ్‌సి డాక్టర్ శోభన, బీఆర్ఎస్ ము న్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు అబ్బవతి నర్సింహ, బోక్కా బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య, బి. జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి

**షాబాద్, మే 11. ప్రభాతవార్త :**
నేడు షాబాద్ మండలానికి వస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధు సూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని నాందార్ ఖాన్‌పేట్‌లో నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేడు షాబాద్ మండలానికి సీఎల్పీనేత భట్టి విక్రమార్క పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర వస్తుందని, శుక్రవారం ఉదయం 8గంటలకు మద్దూర్ నుంచి హైతాబాద్‌లో చందన్‌వెల్లి భూబాధితులతో మాట్లాడి అక్కడి నుండి మాచన్‌పల్లి, నాగర్‌కుంట, షాబాద్‌లో సాయంత్రం కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈయాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకుల కు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతా మని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు పనులు చేయకుండానే ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లక్ష్మీదేవిప ల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. రంగారెడ్డి, పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని సచివాలయంలో మంత్రులతో సమావేశం నిర్వహించి సీఎం కేసీఆర్‌కు తొమ్మిది న్నర సంవత్సరాలు అయిన గుర్తుకు రాలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల బడ్జెట్ చేశాడన్నారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారన్నారు. దళిత సీఎం, దళితులకు



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

మూడెకరాల భూ మి, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేజీటూపీజీ హామీలను నెరవేర్చని సీఎంకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకువ చ్చేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్, దళిత, గిరిజనులకు మూ డెకరాలు భూమి, ధరణి పోర్టల్ తొలగిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ హయంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం రూ.1200లకు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈకార్యక్ర మంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, పార్టీ నాయకులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, పెంటారెడ్డి, రవీందర్, రషీద్‌పటేల్, శేఖర్, గౌరీశ్వర్, అక్తర్, రాజు, ప్రశాంత్, జలీల్, యాదయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

# వివిపిల భద్రతే పిఎస్ఓల ప్రథమ కర్తవ్యం : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి




**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
వివిపిల భద్రతనే పిఎస్ఓల ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పేర్కొ న్నారు.గురువారం వ్యక్తిగత భద్రత అధికారులు (పిఎస్ఓ / గన్‌మెన్)లతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పిఎస్ఓ అధికారులు క్రమశిక్షణతో నీట్ టర్న్ ఔట్‌తో విధులు నిర్వహించాలని, విధులు నిర్వహించే వివిపి అధికారుల భద్రతనే తమ యొక్క ముఖ్యలక్ష్యమని ప్రతి ఒక్క పిఎస్ఓ అధికారులు చేయాల్సిన మరియు చేయకూడని పనుల గురించి కచ్చి తంగా తెలుసుకొని ఉండాలని వివిపి రక్షణ విషయంలో నిర్లక్ష్యం చేయరాదు వివిపి, బ్లడ్ గ్రూప్ మొదలగు వివరాలు తెలుసుకోవాలి ప్రతి నిత్యం వివిపి ప్రోగ్రామ్ గురిం చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలి పిఎస్ఓ,తన ఆయుధమును జాగ్రత్తగా ఉంచుకోవలేను.కొత్త వ్యక్తులు,అపరిచిత వ్యక్తులు,పరిసర ప్రాంతములలో తిరుగుతూ ఉంటే గమనించవలేను అవసరం ఉన్నచో పోలీస్ అధికారులకు తెలియ జేయాలి పిఎస్ఓలు ఎట్టి పరిస్థితిలోనూ వివిపిలను ఒంటరిగా వదిలి వెళ్లరాదు. పిఎస్ఓలు తమకు అప్పగించిన ఆయుధములు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకో ని,వివిపి/వివివిపి వాహనాలపై కూడా నిఘా ఉంచుతూ ప్రతి ఉదయం వివిపి ,వివిపి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి పిఎస్ఓ అధికారులు పోలీస్ గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని విధులలో నిర్లక్ష్యం చేసిన అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్,డిఎస్పీ ,ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,ఐటిడసిటి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ రత్నం,ఎస్ఐ శ్రీశైలం,పిఎస్ఓ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌గడిమలక్‌పేట్‌లో జరిగిన శ్రీఅభయాంజనేయస్వామి పునః ప్రతిష్ట పూజలు

### -పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్, వివిధ పార్టీల నాయకులు



లాల్‌గడిమలక్‌పేట్‌లో శ్రీఅభయాంజనేయస్వామి ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగ పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు, భక్తులు

**శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త**
లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ సమీపంలో శ్రీఅభయాంజనేయస్వామి పునప్రతిష్ట, ధ్వజ స్థంభ ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలోని మందాటి మధుమోహన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద నూతనంగ నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి పునప్రతి ష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. మూడు రోజులు నుంచి ఈ ప్రాం గణంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అంగరంగ వైభవంగ ప్రతిష్ట మహోత్స




శ్రీఅభయాంజనేయస్వామి ప్రతిష్ట,ధ్వజస్థంభ ప్రతిష్టల సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

వాలు ఘనంగ జరిగాయి. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో నూతనంగ నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. మూడు రోజుల పాటు పూజలు జరిగి గురువారం సా యంత్రంతో ముగిశాయి. ఈ ప్రతిష్ట పూజా ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి నాయకులు,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, నగర మాజీ మే యర్ బండ కార్తీక్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేం దర్‌రెడ్డి, గ్రామ ఎంపిటిసి ఇందిరరాజిరెడ్డి, గ్రామ సర్పంచు వనజశ్రీనివాస్‌రెడ్డి, పలువురు భక్తులు పాల్గొని శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించుకున్నారు.

## భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరులకు ఉచితంగా అందించాలి

**శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త**
భారత రాజ్యాంగ గ్రంధాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరునికి ఉచితంగ అందజే యాలని ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం శామీ ర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరునికి ఉచితంగ అందించాలని డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండల కన్వీనర్ వివేక్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజలు బిసి,ఎస్సీ,ఎస్టీ భారత రాజ్యాంగం ద్వారానే లబ్ది పొందుతున్నారని ఈ విషయాన్ని తెలియజేయటం జరిగిందన్నారు. అయితే కానీ ఈ పాలకవర్గాలు 70సం వత్సరాల నుంచి భారత రాజ్యాంగం విలువలను ఏ ఒక్కరు కూడ సామాన్య ప్రజలకు తెలియజేయకుండ పరిపాలన చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్నే కనుమరుగు చేయాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగం వల్లనే పరిపాలనలోకి వస్తున్న సంగతి మర్చిపోయారని అన్నారు. సామాన్య ప్రజలకు ఇప్పటి వరకు తెలియజే యటం లేదని అన్నారు. దీని కోసం భారత రాజ్యాంగ గ్రంధాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు ప్రతి పౌరునికి ఉచితంగ అందజేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణకు వారు మండల కార్యాల యంలో వినతిపత్రాన్ని అందజేశారు. దీనిలో శామీర్‌పేట మండల ధర్మసమాజ్ పార్టీ నాయకులు వివేక్‌మహారాజ్‌తో పాటు మహేందర్, అరవింద్,జగదీశ్, నరేశ్, ప్రభు, కృష్ణ, కరుణాకర్, ప్రతాప్, శ్యామ్, రాకేశ్,వివిధకుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రంను అందజేసిన దృశ్యం

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అభినందనలు

### -మండల బిఎస్పి కన్వీనర్ చేవెళ్ల ప్రభుచరణ్

**మొయినాబాద్, మే 11, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి అధికారంలోకి రాగానే తెలంగాణ బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సిఎం, అభ్యర్థిగా ప్రకటిం చడం తెలంగాణ రాష్ట్రంలోని బహుజనుల్లో గొప్ప ఉత్సహాన్ని ఉరకలువే స్తుందని, మొయినాబాద్ మండల బిఎస్పి కన్వీనర్ చేవెళ్ల ప్రభుచరణ్, అన్నారు, ఆదివారం సరుర్‌నగర్‌లో మైదానంలో జరిగిన తెలంగాణ భరోసా సభలో బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు, బెహెన్‌జి మాయవతి, రాష్ట్ర బహుజ నులందరి ముందు సరుర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన భారి సభలో సిఎం అభ్యర్థిగా ప్రకటించడంతో తెలంగాణ బిఎస్పి నాయకుల్లో, కార్యాకర్త ల్లో ఒక తెలియని ఉత్సహం ఉరకలు వేస్తుందిని తెలిపారు, ఈ సందర్భంగా ఆదివారం తెలంగాణ భరోస సభ విజయవంతం అయినందున ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహించి, విజయోత్సవ సమ్మేళనం నిర్వహించా రు, ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కన్వీనర్ చేవెళ్ల ప్రభుచరణ్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి ప్రత్యేకంగా బోక్కే ఇచ్చి అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఎస్పి పార్టీ సత్తా ఎంటో చూపుతామని, తెలంగాణ ప్రజలు ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీని, ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే తెలంగాణ నిరుద్యోగ విద్యార్థులకు భరోసా అని అన్నారు.డా,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు, మండలంలోని ప్రతి గ్రామంలోని బహుజనులంతా వివిధ పార్టీల్లో ఎంత పనిచేసినా అవి ఆదిపత్య కూలాలకు చెందిన పార్టీలని వాటిలో ఎప్పటికి బహుజనులు బానిసలుగానే వారు చూస్తారని, బిఎస్పి పార్టీ బిసిల కోసం పుట్టిన పార్టీ అని, అన్ని బహుజన కూలాలను ఏకం చేసి, బహుజనులకు ఈ రాష్ట్రం లోని రాజకీయంలో భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు, ప్రతి పేద వర్గాల్లో గొప్ప, గొప్ప మేధావులను బిఎస్పి పార్టీ తయారు చేయ బోతుందని తెలిపారు, బిఎస్పి పార్టీలోకి బహుజనులంతా రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి



క్రికెట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర,మే11,ప్రభాతవార్తః**
క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గోదుమకుంట గ్రామంలో గురు వారం కీశే మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సత్తిరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన కుమారుడు ఎర్రోళ్ల పర్వత్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా మంత్రి ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశంచి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఆటల పోటీలు నిర్వహంచడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల వల్ల గ్రామాల మధ్య మైత్రీ యువకుల మధ్య స్నేహసంబందాలు పెం పొందించడానికి దోహదపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధా కర్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక

**బొంరాస్‌పేట్,మే 11ప్రభాతవార్త**
బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యక్షుడి అకస్మిక ఎన్నిక శుక్రవారం నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ పాండునాయక్ ఓ ప్రకటలో తెలిపారు.స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్న మండల ఉపాధ్యక్షుడి అకస్మిక ఎని న్నికకు మండల పరిధిలోని ఎంపీటీసీలు,జడ్పీటీసీ హాజరుకావాలని ఆయన కోరారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రమీలకు ఉత్కృష్ట సేవ పతకం రావడం సంతోషకరం

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ప్రమీలను సన్మానిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:**
మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీలకు అతి ఉత్కృష్ట సేవ పథకం రావడం సంతోషకరం అని జిల్లా ఎస్‌పి ఎన్.కోటి రెడ్డి అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ప్రమీలకు అతి ఉత్కృష్ట సేవ పథకం హోంమంత్రి మహ మూద్ అలీ ఇటీవల సత్కరించడం జరిగింది. ఈ విషయమై గురువారం జిల్లా ఎస్‌పి ఎన్.కోటి రెడ్డి సీఐ ప్రమీల అభినంధనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఉమెన్ ఇన్స్పెక్టర్ ప్రమీల సేవల ను గుర్తించి ఇట్టి పథకం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జి ల్లాలోని మహిళా అధికారులందరు ప్రమీలను ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. కష్టపడి పని చేసే అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పు డూ గుర్తింపు లబిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో గత సంవత్సరంలో వికారాబాద్ జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్ మొద టి స్థానంలో రావడం జరిగిందని పేర్కొన్నారు. ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో కూడా ఇన్స్పెక్టర్ ప్రమీల ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగిందని తెలిపారు.

## ప్రజల, వ్యాపారస్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం



వ్యాపారులతో మాట్లాడుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి

**కడ్తాల్,మే 11 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే వారంతపు సంతను స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి పాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించారు. వ్యాపారస్తులు సంతలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, దినదినాభివృద్ధి చెందుతున్న కడ్తాల్ పట్టణ కేంద్రం శరవేగంగా అభివృద్ధి చెందుతూ నలువైపులా విస్తరిస్తుందని, భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వారాంతపు సంతలు నిర్వ హించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని కేటాయించాలని అధికారులకు నివేదికలు పంపామని తెలిపారు. వారాంతపు సంత నిర్వహిస్తున్న సమయం లో వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వ్యాపారస్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వారి ప్రత్యేక నిధుల నుండి మార్కెట్‌లో మౌలిక వసతుల ఏర్పాటుకు, నూతన మార్కెట్ నిర్మాణానికి పాలకవర్గం సభ్యులతో కలిసి నివేదిక అందజేస్తామని తెలిపారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు రాయికంటి బిక్షపతి పాల్గొన్నారు.

## ఆ పాఠశాల రూటే సపరేటు

### -ముందే హెచ్చరించిన మారని వైనం

### -విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని హెచ్చరిక

**నందిగామ మే11,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో నందిగామ మండలం వెనకబడడంతో అధికారులు, ప్రజాప్రతి నిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు జీర్ణించుకోలేకపోతున్నారు. మండ లంలోని చెగూరు,మామిడిపల్లి ,నర్సప్పగూడ,మేకగూడ నందిగామ హైస్కూ ల్‌లలో గత ఎడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ ఎడాది మండల మొత్తం 40శాతం ఉత్తీర్ణత సాధించడం సర్వత్రా చర్చనీ యాంశమైంది.ఇదిలా ఉంటే నర్సప్పగూడ హైస్కూల్‌లో 9మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగ జీరో రిజల్ట్ రావడంపై గ్రామస్థులు అయోమయంలో పడ్డారు.టీచర్లు పాఠాలు చెప్ప లేదా?చెప్పింది అర్థం కాకనా?విద్యార్థులు చదవకనా? వంటి అనుమానాలు రెకెత్తిస్తున్నాయి.విద్యాభోదనలో భాగంగా ఉపాధ్యాయుల ప్రవర్తన నియామవళీని మార్చుకోమని,విద్యార్థులపై ప్రత్యేక చోరవ చూపాలని గతంలో ప్రజాప్రతినిధులు,విద్యావంతులు హెచ్చరికలు జారీ చేసినట్లు ఈ వ్యవహారాన్ని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసికెళ్లి నట్లు తెలుస్తుంది.అయినా విద్యార్థులు నష్టపోయారు.

### డిఈఓ రివ్యూ కోరుతున్నారు

నందిగామ మండలంలోని నర్సప్పగూడ హైస్కూల్‌లో జీరో రిజల్ట్ రావడంపై హెచ్ఎంను పిలిపించి రివ్యూ కోరుతున్నారని మండల ఎంఈఓ కృష్ణారెడ్డి తెలిపారు.పదవతరగతిలో ఎక్కువ శాతం పిల్లలు మ్యాథ్స్ ,సైన్స్ సబ్జెక్టుల్లో ఫెలాయ్యారని చెప్పారు.ఆయా సబ్జెక్టులలో తప్పిన విద్యార్థులకు త్వరలోనే కౌన్సిలింగ్‌తో పాటు అదనపు క్లాసులు తీసుకోనున్నట్లు చెప్పారు.మండలంలో తక్కువ రిజల్ట్ రావడంపై ఎంఈఓ అసంతృప్తి వ్యక్తం చేశారు.